


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 23 ఆగస్టు 2025 - పేజీలు 8




# అయ్యో.. యూరియా..!

**యూరియా వచ్చిందని తెలిస్తే చాలు రైతులు సొసైటీల ఎదుట బారులు తీరుతున్నారు. పొద్దంతానే కాదు, తెల్లార్లు జాగారాం చేస్తున్నారు. ఎరువుల అవసరాలకు సంబంధించిన అంచనాలకు, వాస్తవ పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తున్నది. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో గతానికంటే ఈసారి యూరియా కేటాయింపులు తగ్గిపోయాయని అంటున్నారు. అవసరమైన మేరకు కేంద్రం నుంచి ఎరువులు రావడం లేదని, దీంతోనే సమస్య ఏర్పడిందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.**

**నేటిదినపత్రిక సూర్య,**
**గుంటూరు /పల్నాడు ప్రతినిధి**

ఎరువులు కొరతతో రైతాంగం ఆందోళన చెందుతోంది. యూరియా దొరకక తిప్పలు పడుతోంది. అదును దాటుతుండడంతో ఏం చేయాలో తెలియక సతమతమవుతోంది. భారీ వర్షాలు కురుస్తున్నాయని నవ్వాలో, యూరియా లేక ఏడ్వాలో తెలియని స్థితిలో రైతాంగం ఆగమవుతోంది. ఎరువుల కోసం రైతులు సొసైటీల ముందు, ఫర్టిలైజర్ షాపుల ముందు బారులు తీరుతున్నారు. మరోవైపు, కొరత లేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో అందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. ఏ సొసైటీలో చూసినా, ఎక్కడ షాపులో అడిగినా నో స్టాక్ అని చెబుతున్నారు.

**యూరియా కోసం జాగారం..**

యూరియా వచ్చిందని తెలిస్తే చాలు రైతులు సొసైటీల ఎదుట బారులు తీరుతున్నారు. పొద్దంతానే కాదు, తెల్లార్లు జాగారాం చేస్తున్నారు. ఎరువుల అవసరాలకు సంబంధించిన అంచనాలకు, వాస్తవ పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తున్నది. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో గతానికంటే ఈసారి యూరియా కేటాయింపులు తగ్గిపోయాయని అంటున్నారు. అవసరమైన మేరకు కేంద్రం నుంచి ఎరువులు రావడం లేదని, దీంతోనే సమస్య ఏర్పడిందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

**అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులు..**

ఉమ్మడి గుంటూరు జిల్లాలో యూరియా కొరత రైతులను వేధిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో నిల్వలు లేకపోవటంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుకు వ్యాపారులు అధిక ధరలకు విక్రయించటం, ఇతర ఉత్పత్తులను కొనాలని రైతులపై భారం మోపుతుండటం సమస్యగా మారింది. కొన్ని పంటకు ఇప్పుడు యూరియా అత్యవసరం కావటం.. సరిపడా సరుకు దొరక్కపోవటంతో రైతులకు ఇబ్బందులు తప్పటం లేదు.



## బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, మేజర్‌న్యూస్ : మహిళల శ్రేయస్సు, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం అమలు స్థితిని తెలుసుకోవడానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి శుక్రవారం గుంటూరులోని పల్నాడు బస్ స్టాండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మహిళా ప్రయాణికులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముచ్చటిస్తూ ఈ పథకం ద్వారా మీకు కలుగుతున్న లాభాలు ఏమిటి? ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి?" అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సరావుపేటకు వెళ్ళే పల్లె వెలుగు బస్సులో స్వయంగా ఎక్కి, మహిళలతో పాటు కూర్చుని ప్రయాణించి, వారి అనుభవాలను తెలుసుకున్నారు. మహిళలకు ఆర్థిక భారం తగ్గిందని మాధవి తెలిపారు. భద్రతతో కూడిన ప్రయాణం చేయగలగడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యంగా తెలిపారు. ఇది కుటుంబానికి ఉపశమనం కలిగించడమే కాకుండా, మహిళల సాధికారతకు దోహదపడుతోందన్నారు.



## వినుకొండలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు

**వినుకొండ మేజర్ న్యూస్:** 40 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మీడియా మిత్రుల కోరిక ఎట్టకేలకు నెరవేరింది. వినుకొండలో జర్నలిస్టుల వేదికగా ఇప్పటివరకు ఎక్కడ ప్లస్ ఏర్పాటు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో నూతనంగా ఏర్పడిన జర్నలిస్టుల బాడీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని పలువు జర్నలిస్టులు అభిప్రాయం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని ప్రారంభించగా కార్యక్రమంలో అన్ని పత్రికల ఎలక్ట్రానిక్ మీడియాలా ప్రతినిధులు విలేకరులు పాల్గొన్నారు.

## పనిచేయకపోతే చర్యలు



**పెదకూరపాడు (మేజర్ న్యూస్) :** ప్రజలందరికీ అందుబాటులో ఉండి సర్వీసులు సకాలంలో అందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సచివాలయ సిబ్బందికి మండల ప్రత్యేక అధికారి షేక్ సుభాని, పెదకూరపాడు ఎండిఓ సోమయాజులు అన్నారు.మండలంలోని ముస్సాపురం, పాటిబండ్ల, జలాలపురం సచివాలయాలని తనిఖీ చేశారు.సిబ్బంది యొక్క పని తీరుని అడిగి తెలుసుకున్నారు.రికార్డులు పరిశీలించారు.సకాలములో హాజరు వేస్తున్నారా లేదా అని పరిశీలించి సచివాలయ సిబ్బందికి తగు సూచనలు చేశారు.ప్రభుత్వ ఇచ్చిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అలాగే జలాలపురం గ్రామ సచివాలయం లో ఈ శ్రమ కార్డులు మరియు ఆయుష్మాన్ భారత కార్డులు స్పెషల్ డ్రైవ్ గా నిర్వహిస్తూ వారికి ఆ కార్డులను అందించారు.అలాగే ముస్సాపురం మరియు పొడపాడు అంగన్వాడి సెంటర్స్ ను వారు పరిశీలించారు.పొడపాడు అంగన్వాడి సెంటర్ లో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కమల,షరీఫ్, రత్నరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




# ఎమ్మార్పీఎస్ మీసాల ప్రభుదాసుకు ఘన నివాళులు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**
పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వర్గీయ మీసాల ప్రభుదాస్ 10వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ నాయకులు నాయకులు, ఆయన అభిమానులు, గుర్రం జాషువా విగ్రహం వద్ద వర్ధంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్డ్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్, అంబేద్కర్ ప్రచార సేవా సమితి అధ్యక్షులు దేగల అబ్రహం, బోడపూడి జీవరత్నం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వర్ల అగస్టిన్, రామ ఇశ్రాయేలు, యేసుపాగు సాగర్, మల్లెల రాజేష్, డోప్పుల పూడి ప్రకాష్, మీసాల కుమార్, బంక అశోక్, మందా. సాగర్, బంకా నాని, చింతల అన్నరావు, తాళ్లూరు చందు, వై. రాజేష్ వై. లక్ష్మణ్, షేక్ సైదా (జానపాడు) తదితరులు ముందుగా ప్రభుదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# గురజాల కోపరేటివ్ సొసైటీ బ్యాంకులో రైతుల సమావేశం

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ పోటు నాగేశ్వరరావు**



**గురజాల, మేజర్ న్యూస్ :**
పట్టణంలోని కోపరేటివ్ సొసైటీ బ్యాంకులో శుక్రవారం రైతులు సమావేశం కోపరేట్ బ్యాంకు సొసైటీ చైర్మన్ పోటు నాగేశ్వరరావు నిర్వహించారు. డిపాజిట్ మహోత్సవ సందర్భంగా అన్ని బ్యాంకుల కన్నా సొసైటీ బ్యాంకిలో 8% వడ్డీ ఎక్కువగా వస్తుందని కావున ప్రతి ఒక్కరు డిపాజిట్ దారులు సొసైటీ బ్యాంకులో చేసుకోవాలని ఆయన అన్నారు. దీనితో పాటు రైతులకు ఎరువులు కూడా అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్నిరైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ మేనేజర్ కే పున్నారావు మేనేజర్ బి బలరాం రెడ్డి సూపర్వైజర్ ఏ లింగారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా అన్నదానం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ చిరంజీవి యువసేన అధ్యక్షులు వల్లంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పాత మంగళగిరి శ్రీకృష్ణచైతన్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వల్లంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, ఆయన స్థాపించిన చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవా కార్యక్రమాలు అనేక ప్రాణాలను రక్షించాయని గుర్తు చేశారు. సమాజంలో పేద, నిరుపేదలకు సహాయం అందించడంలో చిరంజీవి చూపుతున్న కృషి ఆదర్శప్రాయమని వారు అభిప్రాయపడ్డారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు కూడా అన్నదానం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, చిరంజీవి దీర్ఘాయుష్మంతుడై మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంపీ ఎంసీ ప్రధాన కార్యదర్శి బాణాల నాగేశ్వరరావు, బల్ల శ్రీనివాస్ నాయుడు, కోరినపాటి శ్రీనివాసరావు, బల్ల శ్రీనివాసరావు, కే డేవిడ్, సిహెచ్ గంగాధర్ రావు, సువర్ణగంటి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ప్రభుత్వం యూరియాను అందజేయాలని డిమాండ్



**తెనాలి, మేజర్ న్యూస్ :** రైతులకు సరిపడినంత యూరియాను ప్రభుత్వం అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తెనాలి మండల పరిధిలోని తేలప్రోలు, కంచర్లపాలెం గ్రామాల్లో పొలాలను పరిశీలించి రైతులను ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎర్రు సుబ్బారావు తాను రూ. 30 వేలు చెల్లించి రెండున్నర ఎకరాలు కౌలు చేస్తున్నానని తెలిపారు. ఇప్పటికీ రెండుసార్లు ఎదబెట్టాను తెలుపుతూ పూర్తిగా నీరు పోయిన తర్వాత వైరు పరిస్థితిని చూసి ఏం చేయాలో ఆలోచించుకుంటానని తెలిపారు. అడుసుమిల్లి పవన్ మాట్లాడుతూ తిరిగి నాటుకోవాలంటే రూ 17 వేలకు పైగా ఖర్చు అవుతుందని వరినారు కొని లోడ్ చేసుకొని తీసుకొస్తే రూ. 6 వేలు నాటుకోవటానికి రూ. 7 వేలు దమ్ము రోటరీ వేయాలంటే మరొక రూ. 3 వేలు గట్లకి రూ. 1500 ఖర్చు అవుతుందని వివరించారు. ఎరువుల షాపులకి డిఎపి యూరియా సరఫరా కావడం లేదని తెలిపారు. షాపులకు వస్తే మార్కెట్ రేట్ కంటే ఎంతో కొంత కొనుగోలు చేయడానికి అవకాశం ఉండేదని తెలిపారు. మూడు రోజుల నుండి వచ్చిన లోడ్ అయిపోయిందని ఇంకా 200 పేర్లు లిస్టు అత్తోటలో ఉందని పేర్కొన్నారు. ఎర్ర నారాయణ మాట్లాడుతూ 5.30 ఎకరాలు కౌలుకు చేస్తానని రూ. 30 వేలు కౌలుకు తీసుకున్నానని తెలిపారు. భూయజమానులు కౌలు కార్డులు తీసుకోవటానికి అంగీకరించటం లేదు. నష్టపరిహారం వరకు సమ్మతి తెలుపుతున్నారని చెప్పారు. దీనివలన నూటికి రూపాయిన్నర రెండు రూపాయలు వడ్డీలకు తెచ్చి వ్యవసాయం చేస్తున్నాను తెలిపారు. శివసాంబిరెడి మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు కూడా రూ. 20వేల పెట్టుబడి సాయం ఇస్తామని గత సంవత్సరమే వాగ్దానం చేసింది. కానీ గత ఏడాది పెట్టుబడి సాయం ఎగ్గొట్టిందని ఈ సంవత్సరమైనా ఇస్తుందా లేదా అనే అనుమానం కౌలు రైతులు లో వ్యక్తం అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులకు మొండి చేయి చూపుతుందని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కూడా మొండి చేయి చూపకుండా కౌలు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సాంబిరెడ్డి కోరారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల నియంత్రణ : ఎస్పీ సతీష్ కుమార్





**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :**
గుంటూరు వెస్ట్ డిఎస్పీ అరవింద్ ఆధ్వర్యంలో పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధి కోబాల్ట్ పేట 3వ లైన్ నుండి 7వ లైన్ వరకు పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ శుక్రవారం ఉదయం నిర్వహించారు. మొత్తం ముగ్గురు డీఎస్పీలు, 08 మంది సీఐలు, 12 మంది ఎస్సైలు, పోలీస్ సిబ్బంది 125 మందితో ఈ ఆపరేషన్ జరిగింద. స్వయంగా ప్రతి వీధిలో పర్యటించి స్థానికులతో మాట్లాడి, శాంతి భద్రతలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నాయేమో అని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు? వాటి పని తీరు ఏ విధంగా ఉన్నది? అని ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా అనుమానితుల వివరాల పరిశీలన, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల వివరాలు, వారి యొక్కకదలికల గురించి ఆరా తీశారు. ధృవీకరణ పత్రాలు సరిగా లేని, నెంబర్ ప్లేట్లు లేని మొత్తం 61 ద్విచక్ర వాహనాలు మరియు నాలుగు ఆటోలను గుర్తించారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...**

ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒక్కసారి ఈ కార్డాన్ మరియు సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే తెనాలి, మంగళగిరి, తాడేపల్లిలో నిర్వహించామని, గంజాయి ముఠా సభ్యుల సంచారం, యువకుల అల్లర్లు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల చర్యలను కట్టడి చేయడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ నిర్వహించామని ఎస్పీ తెలిపారు. కోబాల్ట్ పేటలో ఉన్న ఇద్దరు రౌడీ షీటర్లు, 10 మంది సస్పెక్ట్ షీటర్లను పరిశీలించి, వారి కదలికల గురించి ఆరా తీయడం జరిగింది. ఎవరైనా గంజాయి సేవిస్తున్నారా?, ఎవరైనా యువకులు అల్లర్లు, గొడవలు మరియు శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తున్నారా? తరచూ కొత్తవాళ్ళు ఎవరైనా సంచరిస్తున్నారా? అనే పలు విషయాల గురించి స్థానికులతో మాట్లాడి శాంతి భద్రతల సమస్యలు ఏవైనా ఉన్నాయేమో? అని ఆరా తీయడం జరిగింది అన్నారు. సీసీ కెమెరాల అవశ్యకత(నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, సాక్ష్యాల సేకరణలో ఉపయోగం,అత్యవసర పరిస్థితుల గుర్తింపు) గురించి మాట్లాడి, వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది. గుంటూరు జిల్లాలో పూర్తి స్థాయిలో గంజాయి నిర్మూలన దిశగా మా పోలీస్ వారు అడుగులు వేస్తున్నారని, గడచిన 06 నెలల కాలంలో సుమారు 35 కేసుల్లో 200 మందిపైగా నిందితులను గుర్తించామని, రానున్న రోజుల్లో మరిన్ని పటిష్టమైన చర్యలతో గంజాయిని పూర్తిగా నిర్మూలిస్తామని ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు వెస్ట్ డిఎస్పీ అరవింద్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, నేరవిభాగం డిఎస్పీ శివాజీ రాజు, పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు, ఇతర సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జీవితం స్ఫూర్తిదాయకం

**– ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి**
**– ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జీవితం స్ఫూర్తిదాయకమని ఆప్కో మాజీ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు గంజి చిరంజీవి అన్నారు. పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో మంగళగిరి మండలం చినకాకాని పరిధి లిటిల్ విలేజ్ రెస్టారెంట్ ఆవరణలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తొలుత గంజి చిరంజీవి, కంకణాల శంకర్ లు రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గంజి చిరంజీవి మాట్లాడుతూ...మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో అంచలంచెలుగా ఎదిగారని అన్నారు. చిరంజీవి ఫైట్లు, డ్యాన్సులతో తిరుగులేని, ఎదురులేని స్టార్‌గా అభిమానుల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. మెగాస్టార్ నటించిన అనేక చిత్రాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చాయని తెలిపారు. రక్తదానం, నేత్రదానం కార్యక్రమాల ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలిపిన ప్రాణదాత స్ఫూర్తి ప్రదాత చిరంజీవి అని ప్రశంసించారు. ఆయన సోదరుడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి సమాజాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. అటువంటి పవన్ కళ్యాణ్ కు చిరంజీవి ఆదర్శమని అన్నారు. మెగాస్టార్ ను స్ఫూర్తిగా తీసుకొని యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ మాట్లాడుతూ 70 ఏళ్ల వయసులోనూ మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని అన్నారు. విశ్వంభర చిత్రానికి సంబంధించి కొన్ని సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయని పేర్కొన్నారు. కరోనా సమయంలో మెగాస్టార్ చిరంజీవి పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళగిరి ప్రాంతంలో ఆక్సిజన్ సిలిండర్లను పంపిణీ చేసి ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడినట్లు చెప్పారు. చిత్ర పరిశ్రమకు రాజు, రారాజు మెగాస్టార్ చిరంజీవి అని తెలిపారు. మెగాస్టార్ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయన సోదరుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్నారని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లిటిల్ విలేజ్ రెస్టారెంట్ అధినేత కన్నెగంటి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ వీర మహిళ నాయకులు బడే కోమలి, నాయకులు మునగపాటి మారుతి, తోట శీను, నవబోతు తేజ, గుగ్గిళ్ళ సురేష్, చెన్నం వీరాంజనేయులు, సాంబశివరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థను బలోపేతం చేయాలి : మక్కెన

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రానున్న రోజుల్లో సహకార వ్యవస్థ ద్వారానే ప్రజలకు బహుళ ప్రయోజనాలు చేకూర నున్నాయని అందువలన సహకార వ్యవస్థను, సహకార సంఘాలని బలోపేతం చేయాలని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మల్లికార్జున రావు కోరారు . నరసరావుపేట జి డి సి సి బ్యాంక్ మీటింగ్ హాల్లో జరిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల చైర్ పర్సన్ లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు .కేంద్ర ప్రభుత్వంలో శ్రీ అమిత్ షా గారు ,సహకార మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ కె అచ్చం నాయుడు గారు ఆధ్వర్యంలో సహకార సంఘాలకు అభ్యున్నతి కై నిరంతరం కృషి చేస్తున్నారని ఫలితంగా పిఎసిఎస్ ల కంప్యూట రైజేషన్ పూర్తయిందని రాబోయే రోజుల్లో సంఘ సిబ్బంది మరింత నైపుణ్యాలను అలవర్చుకొని పారదర్శకంగా ,బాధ్యతగా పలు పథకాలను సహకార సంఘాల ద్వారా అమలు చేసి గ్రామాభివృద్ధికి ,సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సంఘాలను లాభాల బాటలో పయనించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు క్యాష్ క్రెడిట్ లోన్ లకు ఇప్పుడు ఉన్నటువంటి షేరు ధనము ఐదు శాతాన్ని తగ్గించడానికి ఆప్కాబ్ ద్వారా నాబార్డ్ వారిని కోరుతున్నామని, తద్వారా రైతులకు సంఘాల ద్వారా మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు .రైతులకు దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి లీగల్ ఒపీనియన్ ప్రాసెసింగ్ ఫీజు, మార్టిగేజ్ సిస్టం వంటి విషయాలను మరింత సరళీకరణ చేయడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు.




ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లి తరఫున డిప్యూటీ రిజిస్ట్రార్ మరియు అధ్యాపకులు అయిన యు .నాగ శ్రీనివాస్ కొత్తగా ప్రభుత్వం చేత ఎంపిక అయినటువంటి పిఎసిఎస్ చైర్ పర్సన్ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు సహకార వ్యవస్థ నిర్మాణం ,పర్యవేక్షణ ,సంఘ సభ్యుల విధివిధానాలు, పాలకవర్గము, మహాజనసభ పాలకవర్గ సభ్యుల అధికారాలు, బాధ్యతలు ,ఆడిటింగ్ సిస్టము, పిరియాడికల్ ఇన్స్పెక్షన్స్ ,సభ్యుల అర్హతలు ,1964 ఏపీ సి ఎస్ చట్టంలో ఉన్న మార్పులు, 2025 కంప్యూటరైజేషన్ ఆఫ్ పిఎసిఎస్ లు ,తద్వారా పారదర్శక ఆర్థిక విధానం అమలు చేయుట సహకార రంగంలో సక్సెస్ సొసైటీలు ఈపూరు, నూతక్కి, ములకనూరు పి ఎ సి ఎస్ ల గురించి వివరించారు. జి డి సి సి బ్యాంకు సీఈవో అజయ్ కిషోర్ ఈ సందర్భంగా సాంకేతికపరమైన నైపుణ్యాల గురించి సంఘ అభివృద్ధి గురించి తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పల్నాడు జిల్లా సహకార అధికారి ఎం నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని 59 సొసైటీలకు కంప్యూటర్ రిజిస్ట్రేషన్ పూర్తయిందని ,మన జిల్లాలో వినుకొండ బ్రాంచ్ కింద ఉన్న శావల్యాపురం, ఈపూరు కారుమంచి సొసైటీలలో పెట్రోల్ బంకులు ,కోల్డ్ స్టోరేజ్ లతో ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నాయని తెలిపారు డివిజనల్ సహకార అధికారి కే తిరుపతయ్య నరసరావుపేట డివిజన్లోని సహకార సంఘాల తీరతెన్నులను వివరించారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పిఎసిఎస్ ల చైర్ పర్సన్ లు హాజరయ్యారు. సంఘ సీఈఓ లు దొప్పలపూడి శ్రీనివాసరావు ,కంటు శీను, నారాయణ , జిడిసిసి బ్యాంక్ మేనేజర్ రమాదేవి సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ స్వర్ణ చినరామిరెడ్డి, షేక్ రహంతుల్లా, కార్తీక్, పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేనెల 1 నుంచి కూర్చుని తాగండి బాబూ..!

**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు / గుంటూరు ప్రతినిధి :**

పాపం.. మందుబాబులు అందరూ బార్లకు వెళ్లి తాగలేరు కదా..! కొందరు షాపుల్లో సీసాలు కొనుక్కుని అక్కడే నిలబడి గుటుక్కున గొంతులో పోసేసుకుంటుంటారు. మరికొందరు ఏ సందుగొందుల్లోనో చాటుకు చేరి గబగబా లాగిం చేస్తుంటారు. కాస్త నిమ్మళంగా తాగాలనుకునేవాళ్లకి ఊరిచివర పాడుబడిన భవనాలూ, ముళ్లకంపలే దిక్కు. ఈ కష్టం చూడలేక ప్రభుత్వం తాజాగా పర్మిట్ రూములకు అనుమతులు ప్రకటించింది. పైకి ఎన్ని మాటలు చెప్పినా.. ప్రభుత్వ ఆదాయాన్ని ఇబ్బడి ముబ్బడిగా పెంచేది వీరే కదా మరి! ఏ ప్రభుత్వానికైనా ప్రియమైనవారు వీరే. ఇక వీరికి షాపుల దగ్గర నిలబడి తాగే అవసరం ఉండదు.



సెప్టెంబరు 1 నుంచీ దర్జాగా కూర్చుని మందు లాగించవచ్చు. ఉమ్మడి గుంటూరు జిల్లా లోని మద్యం షాపుల్లోని వారంతా ఇక పర్మిట్ రూములు ఏర్పాటు చేసుకోవచ్చు. కాకపోతే ప్రభుత్వం నిర్ణయించిన రుసుము చెల్లించాలి. అమ్మకాలను బట్టీ షాపులకు రెండు రకాల శ్లాబులు నిర్ణయించారు. ఏడాదికి రూ.55 లక్షల లోపు మద్యం అమ్మేవాళ్లు రూ.5 లక్షలు ఏడాదికి చెల్లించాలి. ఇక రూ.65 లక్షలు దాకా అమ్ముతుంటే రూ.7.50 లక్షలు నిర్ణయించారు. ప్రస్తుతం సెప్టెంబరు, అక్టోబరు నెలలకు మాత్రమే పర్మిట్ రూములకు రుసుము నిర్ణయించారు. ఆ తర్వాత ఏడాదికి వసూలు చేస్తారు. రెండు నెలల కాలానికే ప్రభుత్వానికి కొన్ని రూ.కోట్లు ఆదాయం సమకూరనుంది. ఇక పర్మిట్ రూము తాగడానికే పరిమితం. ఇక్కడ వంట పదార్థాలు తయారు చేయడానికి లేదు. షాపు వేళల్లోనే వీటినీ తెరవాలి.

# సినీ చరిత్రలో చిరు అధ్యాయం సువర్ణలిఖితం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగు సినీ చరిత్రలో చిరంజీవి అధ్యాయం సువర్ణలిఖితమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే నసీర్ జన్మదినోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమకు దొరికిన ఆణిముత్యం చిరంజీవి అని కొనియాడారు. పాతతరం, కొత్తతరానికి వారధిగా తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. వెండి తెరపై చిరంజీవి స్టెప్పులకు ఉర్రూతలూగని వారంటూ లేరని, అందరూ ఆయన అభిమానులేనని పేర్కొన్నారు. కేవలం నటుడుగానే కాకుండా బ్లడ్ బ్యాంక్ ద్వారా వేల మందికి సేవ చేస్తున్న ఆదర్శ నాయకుడని చెప్పారు.



స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి నలుగురిలో ఒక్కడిలా కాకుండా నలుగురికీ తానే మార్గదర్శకునిగా ఎదిగిన తీరు అందరికీ ఆదర్శమని అన్నారు. చిరంజీవి వ్యక్తిత్వం, సహనం ఆయనకు కీర్తిని సంపాదించిపెట్టాయని తెలిపారు. చిరంజీవి సినిమా అంటే ఒక ఎమోషనల్ అని, అది కేవలం రెండున్నర గంటల సినిమా మాత్రమే కాదని అన్నారు. ఆయన సినిమాలు వినోదమే కాకుండా సమాజాన్ని మేల్కొలిపేలా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**నరసరావుపేట మేజర్ న్యూస్:** ఈనెల 20న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా రోడ్డు భద్రత కమిటీలో, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాల్సిందిగా సూచించారు. అందులో భాగంగా గతంలో కన్నా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న కారణంగా వాటిని నివారించడానికి జిల్లా కలెక్టర్ , రవాణా శాఖ, పోలీస్ శాఖ వారిని జాయింట్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించమని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జిల్లా రమణా శాఖ అధికారి సంజీవరావు తెలిపారు. ఈ ఆదేశాల మేరకు ఫ్రైడే ను రవాణా శాఖ , ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా సత్తెనపల్లి లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా పరిమితికి మించి ప్రయాణం చేస్తున్న వాహనములపై ప్రయాణికులను తీసుకెళ్తున్న సరుకు రవాణా వాహనముల పై, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనములు నడుపుచున్న డ్రైవర్లపై కేసులు నమోదు చేయడం జరిగినది అని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 20 వాహనములు తనిఖీచేసి 3 వాహనములకు కేసులు నమోదు చేసి,అపరాధ రుసుము రూపంగా 9730 /- రూపాయలు వసూలు చేసినట్లు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని దీనివల్ల రోడ్లపై జరిగే ప్రమాదాలను నిర్మూలించవచ్చని తెలిపారు. తనిఖీలలో సత్తెనపల్లి ఆర్టీసీ సీఐ, రవాణా శాఖ వారి తరఫునుంచి సహాయ తనిఖీ అధికారి ఎ .నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలలో చైతన్య విద్యార్థులు ప్రతిభ



పెదకూరపాడు (మేజర్ న్యూస్ ): పెదకూరపాడు కు చెందిన జి ఆర్ సి ఆర్ కే చైతన్య విద్యార్థులను శాప్ డైరెక్టర్ రమణారావు అభినందించారు. నాగార్జున యూనివర్సిటీ లో జరిగిన అండర్ 22 వాలీబాల్ బాలికల విభాగంలో చైతన్య స్కూలు జోనల్ స్థాయిలో రెండవ స్థానం పొందినట్లు డైరెక్టర్ రాము తెలిపారు. మొదటి మ్యాచ్ బాపట్ల టీం పై, రెండవ మ్యాచ్ నెల్లూరు టీం పై గెలిచి, ఫైనల్లో ఎన్టీఆర్ జిల్లా టీం తో స్వల్ప తేడాతో ఓటమి చెంది రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు. 7 జిల్లాల స్థాయిలో,జరిగినటువంటి పోటీల్లో,రెండవ స్థానం నిలవటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులను అక్కడున్న కోచ్ లు,పీఈటీలు మరియు స్కూల్ డైరెక్టర్ రాము,కవిత అభినందించారు.

## భూములు ఇచ్చిన రైతులతో కలెక్టర్ సమావేశం




**నరసరావు పేట మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాతీయ రహదారి 167ఎ నరసరావు పేట బైపాస్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులతో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారి నిర్మాణం విషయంలో సానుకూలంగా ఉంటూ భూములు ఇచ్చిన రైతులకు చట్టపరిధిలో సంతృప్తకరమైన పరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో మురళి, ఆర్డీవో మధులత తదితరులు పాల్గొన్నారు.

# రూ. 4కోట్ల నిధులు ఇవ్వాలని కోరిన నరసరావుపేట ఎమ్మెల్యే



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం ఆగస్టు 22, రాష్టం పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. నరసరావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, మరమ్మతుల కోసం అవసరమైన నిధుల విడుదల కోసం ఎమ్మెల్యే ఈ సందర్భంగా మంత్రిని కోరారు. నరసరావుపేట మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన మరియు ప్రజల సౌకర్యార్థం అవసరమైన అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి నిధులు కీలకమని డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంత్రికి వివరించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల మరియు మరమ్మతులకు తక్షణ నిధుల అవసరాన్ని ఆయన చెప్పారు. ఈ విజ్ఞప్తికి మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు. నరసరావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. అయితే ఈ పనులకు సంబంధించిన వివరణాత్మక ప్రతిపాదనను పురపాలక శాఖకు పంపించాలని మంత్రి ఎమ్మెల్యేను కోరారు. ఈ ప్రతిపాదన ఆధారంగా నిధుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నరసరావుపేట పట్టణ అభివృద్ధికి ఈ నిధులు కీలకమని ఈ సమావేశం ఫలప్రదంగా జరిగినట్లు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. త్వరలోనే అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి పురపాలక శాఖకు సమర్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ చర్యలు నరసరావుపేట పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించడంలో దోహదపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో వైభవంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు



**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు ప్రతినిధి :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రత పూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీ సిబ్బంది, పలువురు విద్యార్థులు సామూహిక వ్రత పూజలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ వ్రతమంటే నియమబద్ధమైన నడవడిక, క్రమశిక్షణతో కూడిన ఆచరణ, వ్యక్తిగత, వృత్తిగత జీవితాల్లో ప్రాముఖ్యాన్ని తెలియజెప్పడమే వ్రతం ఆంతర్యమన్నారు. వరం అంటే శ్రేష్ఠతని, మనకు దక్కేది ఏదైనా అత్యుత్తమైనదిగా ఉండాలని కోరుకుంటామన్నారు. అలాగే జీవితంలో ఏ బాధ్యతల్ని స్వీకరించినా ఉత్తమంగా నిర్వర్తించాలన్నారు. శ్రద్ధ, ఆసక్తులతో చేస్తేనే సత్ఫలితాలు వస్తాయన్నారు. కాబట్టి చదువైనా, ఇతర పనులైనా మనసుపెట్టి పూర్తి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆహ్లాదానికి, ఉత్సాహానికి, ప్రసన్నతకు, చిరునవ్వుకు అమ్మవారు ప్రతీక అని తెలియజేసారు. ప్రసన్నంగా, కారుణ్యంతో సౌమ్యలక్ష్మిగా కనిపించే ఆ తల్లే ఆగ్రహిస్తే వీరలక్ష్మిగా మారుతుందన్నారు. ఆశావహ దృక్పథంతో విజయం సాధిస్తే జయలక్ష్మిని, తలపెట్టిన కార్యానికి కావాల్సిన విజ్ఞానం, సమయస్ఫూర్తి, నిర్ణయ శక్తులను సంపాదించడం ద్వారా విద్యాలక్ష్మిని ఆరాధించవచ్చునన్నారు. మిగిలిన లక్ష్మీ పూజలకంటే వరలక్ష్మీ పూజ శ్రేష్ఠమని, విశేషఫలితాలు దక్కుతాయని తెలిపారు. విదేశీయులు సైతం ప్రస్తుతం మన సంప్రదాయాలను ఆచరిస్తున్నారని తెలిపారు. మన పండుగలు, వాటిని జరుపుకునే తీరు చూసి ప్రపంచం అబ్బురపడుతోందన్నారు. ఎప్పటికీ మన సంస్కృతిని యువత మరిచిపోరాదనే ఉద్దేశంతో ఇలా అన్ని పండుగలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత విఘ్నేశ్వర పూజ అనంతరం వరలక్ష్మీ వ్రతం కొనసాగింది. కళాశాల విద్యార్థినులు ప్రత్యేక పూజల్లో ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎం ఏ ఎం కళాశాలలో వర్క్‌షాప్







**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**

స్థానిక కేసానపల్లిలో గల ఎంఏఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు నావిగేట్ ఇన్ ది స్టార్టప్ అండ్ ఐపిఆర్ ఎకో సిస్టం అనే అంశం మీద ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య ఒక ప్రకటనలో తెలిపారు విద్యార్థినిలు ఈ వర్క్ షాప్ లు ఉపయోగించుకొని కొత్త కొత్త ఆలోచనలతో సరికొత్త ఐడియాలతో మంచి ఎంటర్ప్రెయనర్లుగా ఎదగాలని కళాశాల చైర్మన్ ఎంఆర్ శేషగిరి రావు తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు మాట్లాడుతూ విద్యార్థినిలు ఉద్యోగాలను ఆశించకుండా ఉద్యోగాలను ఇచ్చే స్థాయికి ఎదగాలని దానికోసం ఇన్నోవేటివ్ ఐడియాస్ తో ముందుకు వెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీడ్ ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ అడ్వైజర్ మామిళ్ళపల్లి సుధీర్ హాజరై విద్యార్థినిలకు పేటెంట్ ఫైలింగ్ విధానం గురించి మరియు పేటెంట్ ఫైలింగ్ వల్ల కలిగే లాభాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానమునకు వెండి పళ్ళెం బహూకరణ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠం రాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయమునకు వెండి పళ్ళెమును బహుకరించినట్లు ఆలయ ఈవో కె. సునీల్ కుమార్ తెలిపారు. తెనాలి వాస్తవ్యులు శ్రీకాంత్, రజనీకాంత్ లు శ్రీ అమ్మవారి ఆలయమునకు బహుకరించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ మర్యాదలతో దాతల నుసత్కరించి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ దేవ భక్తుని రంగ ప్రసాద్ ఆలయ పూజారులు పాల్గొన్నారు.



# జూలకల్లు లో హెచ్.ఐ.వి, మాదక ద్రవ్యాల నియంత్రణ సదస్సు

**– సైకిల్ ర్యాలీ పై అవగాహన కార్యక్రమం**






**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని జూలకల్లు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయుల సహకారంతో గ్రామ ప్రజలకు మరియు విద్యార్థులకు హెచ్ఐవి మరియు మాదకద్రవ్యాల పై సైకిల్ ర్యాలీ, అనంతరం అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ (ఐ. ఇ. సి) క్యాంపెయిన్, హెచ్. ఐ. వి / ఎయిడ్స్ నివారణ అవగాహన కార్యక్రమములో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, హెచ్. ఐ. వి / ఎయిడ్స్ కోసం జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ (దిశ) పల్నాడు జిల్లా, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రతి వారం థీమ్ (8 వారాలు అనగా 2 నెలలు)లలో భాగంగా మొదటివారం అంశం 1.ట్రాన్స్మిషన్ & నివారణ వ్యూహాల మార్గాలు పై అవగాహన కలిగించడం జరుగుతుంది అని తెలిపారు . ఈ కార్యక్రమం పాల్గొన్న జోనల్ సూపర్వైజర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీము ఉమ్మడి గుంటూరు జిల్లాలో 100 గ్రామాల్లో పనిచేస్తున్నామని, ఈ ఇంటెన్సిఫైడ్ ఐ ఇ సి క్యాంపెయిన్ ద్వారా పల్నాడు జిల్లాలోని 60 గ్రామాలలో 8 వారాలపాటు హెచ్ఐవి, టి.బి మరియు సుఖ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు, ఐఇసి మెటీరియల్స్, ఫ్రీ కండోమ్, డిస్ట్రిబ్యూషన్, రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హెచ్. ఐ. వి / ఎయిడ్స్ అంటే ఏమిటీ అవి ఎన్ని మార్గాలు ద్వారా వస్తుంది అని వివరించడం జరిగింది. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ గురించి మరియు అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఏ విధంగా సమాజములో కలసి జీవించాలో వివరించారు. హెచ్. ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ. ఆర్. టి మందులు, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి, గ్రామంలో సైకిల్ ర్యాలీ చేస్తూ గ్రామంలో అవగాహన చేయడం జరిగింది. ఈ సైకిల్ ర్యాలీ కార్యక్రమునకు పిడుగురాళ్ల ఐసిటిసి కౌన్సిలర్ నాగరాజు, స్కూల్ హెడ్ మాస్టర్ సుబ్బరామయ్య, పి. ఇ. టి. కోటేశ్వరరావు, స్కూల్ సిబ్బంది, లింక్ వర్కర్లు దీనకుమారి, దయామణి, కోటేశ్వరరావు, స్కూల్ విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ మేనేజర్ సరిత సేవలు అభినందనీయం

**– పీఏసీఎస్ చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

నగరంలోని జీడీసీసీ బ్యాంక్ మంగళగిరి బ్రాంచ్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తూ ఉండవల్లి బ్రాంచ్ కి అసిస్టెంట్ మేనేజర్ గా బదిలీపై వెళుతున్న నార్ల సరితను శుక్రవారం బ్యాంకు సిబ్బంది అభినందించారు. ముఖ్య అతిథులుగా మంగళగిరి పీఏసీఎస్ చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి, తెనాలి క్లస్టర్ జీడీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుంకర శ్రీనివాసన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ సరిత ను శాలువాలతో సత్కరించి బొకేలు అందజేశారు. అనంతరం చైర్మన్ పిచ్చిరెడ్డి మాట్లాడారు. అసిస్టెంట్ మేనేజర్ సరిత బ్యాంకులో ఖాతాదారులు, సొసైటీల రైతులకు బాగా సేవలందించారని ఆయన అన్నారు. బ్రాంచ్ మేనేజర్ ఆర్ ఎల్ శిరీష మాట్లాడుతూ శ్రీమతి సరిత సహా ఉద్యోగులతో బ్యాంక్ ఖాతాదారులు, ఎస్ హెచ్ జీ గ్రూపులు, పీఏసీఎస్ కు చెందిన రైతులకు రుణాలు ఇచ్చినప్పుడు ఎంతో సహకరించి, తమ విధులు సమర్థవంతంగా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పీఏసీఎస్ డైరెక్టర్లు అందే శివ శంకరరావు, వాసా వేణు కుమార్, మంగళగిరి కురగల్లు పీఏసీఎస్ సీఈఓ ఆర్ రమేష్ బాబు, యర్రబాలెం, నూతక్కి పీఏసీఎస్ ల సీఈవోలు టీ శ్రీకాంత్, ఆర్ శ్రీనివాసరావు, బ్యాంక్ సూపర్వైజర్లు జీ సాయి పవన్, ఏఎం వహీదా, క్యాషియర్ నిహాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవులకే వన్ని తెచ్చిన పిచ్చిరెడ్డి

**– టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరావు యాదవ్**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని పెదకోనేరు వద్ద ఉన్న ది మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఇటీవల సంఘం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గాదె పిచ్చిరెడ్డిని శుక్రవారం టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరావు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు దేశం నాయకులు కలిసి అభినందించారు. అనంతరం యాదవ్ మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావం నుంచి నాటి మాజీ మంత్రి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు ముఖ్య అనుచరునిగా ఉంటూ, నియోజకవర్గంలో నాటి నుంచి నేటి వరకు పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న పిచ్చిరెడ్డిని పార్టీ గుర్తించి చైర్మన్ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ పార్టీలో సీనియర్స్ ను గుర్తించి పదవులు ఇవ్వటం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో సొసైటీ చైర్మన్‌గా చేసిన పిచ్చిరెడ్డి అనుభవం రైతాంగంకు అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పలు పదవులు నిర్వహించి పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి పిచ్చిరెడ్డి అని అన్నారు. రైతాంగం సమస్యలను రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి రైతు సంక్షేమం, అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింకా కోటేశ్వరరావు, దానబోయిన రామారావు, రుద్రు మురళి, దానబోయిన శివశంకరరావు, మద్దుల శ్రీకాంత్, కాపు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, సీపీఎం నాయకులు కుర్రా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు

**– హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు పావులూరి**

**– ఏపీ స్పేస్‌టెక్ అకాడమీ ఏర్పాటు – విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా నేషనల్ స్పేస్ డే సెలబ్రేషన్స్**






**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు ప్రతినిధి :** కొత్త ఆవిష్కరణలు, ఉపగ్రహ ప్రాజెక్టులు, పరిశోధనలు – ఇవన్నీ యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిస్తాయని హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు పావులూరి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని టీమ్ సీవోఈ– స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డీన్ ప్రమోషన్స్ అండ్ కొలాబొరేషన్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ స్పేస్ డే సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు పావులూరి మాట్లాడుతూ భారతదేశం అంతరిక్ష పరిశోధన రంగంలో సాధించిన విజయాలను స్మరించుకోవడమే కాకుండా, భవిష్యత్తు తరం శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిచ్చే రోజు జాతీయ అంతరిక్ష దినోత్సవమని తెలియజేసారు. 2023 ఆగస్టు 23న చంద్రయాన్%–%3 మిషన్ ల్యాండర్ విక్రం చంద్రుడి ఉపరితలాన్ని తాకిన చారిత్రక సందర్భాన్ని గుర్తుగా చేసుకుంటూ, ఈ రోజును అధికారికంగా జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నారని వెల్లడించారు. ఇది కేవలం ఒక శాస్త్రీయ ఘట్టం మాత్రమే కాదు, దేశం కలలుగన్న అంతరిక్ష ప్రయాణాల దిశలో కొత్త అధ్యాయానికి నాందని పేర్కొన్నారు. 1969లో డాక్టర్ విక్రం సారాభాయ్ దర్శనంతో స్థాపించబడిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సాధారణ రాకెట్ ప్రయోగాలతో మొదలైన తన ప్రయాణాన్ని నేడు ప్రపంచంలో అగ్రగామి అంతరిక్ష సంస్థలలో ఒకటిగా నిలబెట్టుకుందన్నారు. అంతరిక్షం అంటే కేవలం గ్రహాలపై పరిశోధన కాదని, అంతరిక్ష సాంకేతికత నేరుగా ప్రజల జీవితాలపై ప్రభావం చూపుతోందన్నారు. పంటల ఉత్పత్తి అంచనాలు, నీటి వనరుల విశ్లేషణ, భూసార నాణ్యతా అధ్యయనాల్లో ఉపగ్రహ డేటా రైతులకు దోహదం చేస్తోందన్నారు. తుఫానులు, వరదలు, కరువు వంటి ప్రకృతి విపత్తులను ముందుగానే గుర్తించి, మానవ నష్టాన్ని తగ్గించడంలో ఉపగ్రహాల సమాచారమూ కీలకమని తెలియజేసారు.

**ఏపీ స్పేస్‌టెక్ అకాడమీ ఏర్పాటు :**

విజ్ఞాన్స్ వర్సిటీలో జరిగిన నేషనల్ స్పేస్ డే సెలబ్రేషన్స్‌లో ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ (ఏపీఎస్‌ఏ)ను ఏర్పాటు చేసారు. ఈ కమిటీకు నూతన అధ్యక్షుడిగా అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్ – మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2025 మొదటి వారంలో అమరావతిలో తొలి ఏపీ స్పేస్‌టెక్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డిసెంబర్‌లో జరిగే స్పేస్–టెక్ సమ్మిట్‌లో విద్యావేత్తలు, పరిశ్రమలు, పాలసీ మేకర్స్, ఆవిష్కర్తలు ఒకే వేదికపైకి చేరి జ్ఞానం పంచుకోవడం, సాంకేతిక పురోగతిని ప్రదర్శించడం, తదుపరి తరాన్ని ప్రేరేపించడం జరుగుతుందన్నారు. రాబోయే అంతరిక్ష శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, వ్యాపారవేత్తలు, నాయకులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సమ్మిట్‌ను రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమం సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, అంతరిక్ష శాస్త్రం నేరుగా సమాజ అభివృద్ధి, జాతీయ పురోగతికి దోహదపడే విధంగా ఆవిష్కరణ సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమ్మిట్ ద్వారా అమరావతిపై గ్లోబల్ దృష్టి నిలుస్తుందని, అంతరిక్ష పరిశోధన, ఆవిష్కరణలు, వ్యాపారారంభాలకు ఇది ఒక కొత్త కేంద్రంగా ఎదుగుతుందని, అంతరిక్ష విప్లవంలో అగ్రగామిగా నిలవడానికి ఆంధ్రప్రదేశ్ కట్టుబాటును ఇది బలపరుస్తుందన్నారు.

కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన శ్రీహరికోటలోని మాజీ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ వీ. శేషగిరి రావు మాట్లాడుతూ దూర ప్రాంతాలకూ టెలివిజన్, మొబైల్ సర్వీసులు, ఇంటర్నెట్ అందించడంలో అంతరిక్ష సాంకేతికత వంతెనలా పనిచేస్తోందన్నారు. దేశీయ ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థ రవాణా, రక్షణ, అత్యవసర సేవల్లో విశ్వసనీయ మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. చంద్రయాన్–1 ద్వారా చంద్రుడిపై నీటి అణువుల ఆవిష్కరణ, మంగళయాన్‌తో మొదటి ప్రయత్నంలోనే మార్స్ కక్ష్యలో ప్రవేశం, చంద్రయాన్%–%3 విజయంతో చంద్రుడి దక్షిణ ధ్రువంపై మృదువైన ల్యాండింగ్ – ఇవన్నీ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసిన ఘట్టాలని విద్యార్థులతో పంచుకున్నారు. త్వరలోనే మానవ సహిత గగనయాన్ మిషన్ ద్వారా భారత జెండా అంతరిక్షంలో ఎగరనుందని పేర్కొన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం అనేది కేవలం ఒక జ్ఞాపక దినం కాదని, అది దేశ భవిష్యత్తు శాస్త్ర విజ్ఞాన దిశను సూచించే కాంతి స్తంభమన్నారు. ఇస్రో కృషి వల్ల అంతరిక్షం ఇప్పుడు కేవలం శాస్త్రవేత్తల కలలలోనే కాక, ప్రతి భారతీయుడి జీవితంలో ప్రత్యక్ష ప్రయోజనాలను అందిస్తోందన్నారు. అంతరిక్షం పట్ల ఆసక్తి, ఆవిష్కరణ పట్ల నిబద్ధత, స్వయం సమృద్ధి పట్ల కాంక్ష – ఇవన్నీ కలిసి భారతదేశాన్ని రేపటి ప్రపంచ అంతరిక్ష శక్తిగా తీర్చిదిద్దుతున్నాయన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను, గౌరవ అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ. వీ. మరళీకృష్ణ, ఏఎస్‌టీసీ సెక్రటరీ సీ. ఎల్. నరసింహారావు, విట్ ప్రొఫెసర్ ఈ. శ్రీనివాస రెడ్డి, విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశానికే రోల్ మోడల్ గా నైపుణ్యం పోర్టల్ అభివృద్ధి

- **ఏడాదికి 50వేల మంది యువతకు నైపుణ్య శిక్షణకు అవకాశం**
- **పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ తో నైపుణ్యం పోర్టల్ అనుసంధానం**
- **నైపుణ్యాభివృద్ధి శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష**
- **పోర్టల్ డెమోను పరిశీలించిన మంత్రి**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్ ను దేశానికే రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్ ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. సెప్టెంబర్‌లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్‌ను అనుసంధానించాలని సూచించారు. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్ ను అభివృద్ధి చేయలేదని, రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతో పాటు న్యాక్, సీడాప్ ను పోర్టల్ తో అనుసంధానించనున్నట్లు అధికారులు వివరించారు. ఏడాదికి 50వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్ లో ఎన్ రోల్ చేసినట్లు వివరించారు. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లుగా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఇదే సమావేశంలో ఇంటర్ విద్యకు సంబంధించిన పలు అంశాల పై చర్చించారు. దృష్టి లోపంగల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేసారు. వారికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. అక్షర ఆంధ్రలో భాగంగా 16 లక్షల మందిని గుర్తించామని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారందరికీ వ–యోజన విద్యా శిక్షణ తక్షణమే ప్రారంభించాలని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి. గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. రఘు, ఏపీఎస్ఎస్ డీసీ అసోసియేట్ డైరెక్టర్ కుమార పురుషోత్తం, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం



**గురజాల, మేజర్ న్యూస్ :**

జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 13న మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పదవ అదనపు జిల్లా జడ్జి జి ప్రియదర్శిని తెలిపారు. న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ మొత్తంలో రాజీ పడదగిన సివిల్ మరియు క్రిమినల్ కేసులను బ్యాంకు కేసులను చెక్ బౌన్స్ కేసులను మరియు మోటారు వాహన ప్రమాదం కేసులు ముందస్తు వాజ్యములను తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించడానికి కృషి చేయవలసినదిగా కోరారు. తద్వారా కక్షిదారులకు సమయము, ధనము ఆదా అవుతుంది అని తెలిపారు. గురజాల కోర్టు ప్రాంగణంలో సెప్టెంబర్ 13 2025 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జాతీయలోక్ అదాలత్ కొనసాగును కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని అలాగే మధ్యవర్తిత్వం ద్వారా కూడా కేసులను పరిష్కరించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వై శ్రీనివాసరావు పిడుగురాళ్ల సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ ప్రవల్లిక, బార్ అసోసియేషన్. సీనియర్ న్యాయవాది భవనగిరి హనుమంతరావు చల్లారామిరెడ్డి జనరల్ సెక్రటరీ కత్తి చలమరాజు అధ్యక్షులు కోటా శ్రీనివాసరావు న్యాయవాదులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాన్ని ఖండించిన ఎమ్మెల్యే

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**

ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు తనపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. దాసరిపాలెం లో కోరబండి మరియదాసు మీద సుధీర్ దాడి చేశారని, దాడి చేసిన సుధీర్ టిడిపి నేత అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అనుచరుడు అనే తప్పుడు ప్రచారం నా దృష్టికి వచ్చినది. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను, సుధీర్ కి పార్టీకి కానీ నాకు వ్యక్తిగతంగా కానీ ఎటువంటి సంబంధం లేదు. దాడి సంఘటన నాకు తెలిసిన వెంటనే జరిగిన దాడిని ఖండిస్తూ నల్లపాడు స్టేషన్ పోలీసు యంత్రాంగానికి తప్పు చేసిన వారు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకొని బాధితులకు సరైన న్యాయం చేయాలని ఆదేశించడం జరిగినది. స్థానికంగా వారి వ్యక్తిగత కక్షలకు పార్టీ పేరు వాడుకొని ఇటువంటి తప్పుడు పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవు, తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. ఇటువంటి ప్రజా వ్యతిరేక పనులు చేస్తూ పార్టీకి, నా గౌరవానికి భంగం కలిగించే ఎవరిని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే సూచించారు.

## మారిసుపేటలో రోడ్లపైకి మురుగునీరు

**– ఇబ్బందిపడుతున్న వ్యాపారులు, ప్రజలు**

**తెనాలి, మేజర్ న్యూస్ :**



మారిసుపేటలో మురుగు నీరు రోడ్లపై పొంగుతోంది. డైమండ్ టీ స్టాల్ ప్రాంతం నుండి రేపల్లె గేటు వరకు మురుగు నీరు రోడ్లపైకి రావడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఆ ప్రాంత వాసులతో పాటు వాహన దారులు అసౌకర్యానికి గురయ్యారు. ప్రజారోగ్య శాఖ, మున్సిపల్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఈ దుస్థితి నెలకొందని పలువురు చెబుతున్నారు. దుకాణాల ముందు నీరు నిలబడిపోవటంతో తమ వ్యాపారాలకు ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. అధికారులు సకాలంలో స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. పాండురంగపేట వద్ద కల్వర్టు పనులు ప్రారంభించడంతో ఈ పరిస్థితి నెలకొందని ఆ ప్రాంతవాసులు చెబుతున్నారు. మారీసుపేట ఎన్సీఆర్ స్కూల్ వద్ద నుండి రైల్వే ట్రాక్ ల క్రిందుగా పాండురంగపేట మీదుగా పినపాడు వైపు పంట పొలాలకు నీరు వెళుతుంది. మారీసుపేట ప్రాంతము లోని పలు వీధులలోని మురుగు నీరు ఈ కాల్వ కు అనుసంధానము చేశారు. కల్వర్టు కూల్చడం వల్ల పంట కాల్వకు నీరు వదలడంతో ఈ పరిస్థితి ఉందని ఆ ప్రాంతవాసులు అంటున్నారు. గత కొద్ది రోజుల క్రితం ఇదే పరిస్థితి నెలకొంది. శుక్రవారం సాయంత్రం కూడా మురుగునీరు రోడ్లపై చేరడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు కూల్చే ముందుగా మురుగునీరు మళ్లింపుకు పారిశుద్ధ్య విభాగం అధికారి చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితి ఉండేది కాదని అంటున్నారు. కల్వర్టు వద్ద నీరు తోడేందుకు మోటార్లు ఏర్పాటు చేసినా అవి ఇటువంటి సమయంలో ఉపయోగించడం లేదని అంటున్నారు. ప్రజారోగ్య అధికారులు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపం తమకు ఇబ్బందిగా మారిందని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యను నివారించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# గర్భిణీ స్త్రీలు పోషకాహార ఆహారం తీసుకోవాలి

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కొర్ర విజయలక్ష్మి**



**తెనాలి, మేజర్ న్యూస్ :**

గర్భిణి స్త్రీలు పౌష్టికాహారంతో పాటు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కొర్ర విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిధిలోని కొలకలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో పి. యం. ఎస్. యం. ఎ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, మరియు పౌష్టికాహారము తీసుకొనుట ద్వారా ఉపయోగాలు తెలియజేశారు. కొలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో కాన్పులు జరగాలని సూచించారు. గర్భవతులు కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సి హెచ్ నీరద 60మంది గర్భవతులకు తమ సొమ్ముతో పౌష్టికాహారం, కిట్ అందచేశారు. కార్యక్రమములో తెనాలి డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ ఈరుగులఅన్నపూర్ణ ,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చెన్నంశెట్టి వెంకట సుబ్బారావు, డాక్టర్ యు. దిలీప్, సూపర్వైజర్స్ వావిలాల సీతారామశాస్త్రి, ఏఎన్ఎంలు, యం. యల్. హెచ్ పి లు,ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితికి ఆటో డ్రైవర్లు సహకరించాలి



**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :**

వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆటో డ్రైవర్లు అందరూ సహకరించాలని పెదనందిపాడు ఎస్ఐ మధుపవన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లు కు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుపవన్ మాట్లాడుతూ ఒక్కో ఆటో డ్రైవర్ ఒక్కో రోజు ఒక గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి సహకారం అందించాలని చెప్పారు. ఇందుకు ప్రతి ఆటో డ్రైవర్ గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ట్రైని ఎస్ఐ ఏ రామచంద్ర రెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు రుణాల పంపిణీ

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

నగరంలోని జీడీసీసీ బ్యాంకు మంగళగిరి శాఖ కార్యాలయంలో ది మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు రుణాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సంఘం చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి హాజరై రైతులకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం పిచ్చిరెడ్డి మాట్లాడారు. సొసైటీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన నాలుగు రోజులకే రైతులకు రుణాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. రూ. 41.21లక్షల రూపాయల రుణాలు రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకొని పంట బాగా పండించి అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు అందే శివశంకర రావు, వాసా వేణు కుమార్, ఇన్చార్జి సీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో కూడిన విద్యతో భవిష్యత్తులో స్థిరపడాలి

**– వెడ్స్ డైరెక్టర్. డా. యం. స్వర్ణలతా దేవి**



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం చేసి జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని వెడ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం స్వర్ణ లతా దేవి అన్నారు. గుంటూరు సంతోష్ నగర్ లోని డాక్టర్ రంజాన్ బాబు కాల్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాధ్ పర్యవేక్షణలో నిర్వహించిన సి డబ్ల్యు సి కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి వెడ్స్ డైరెక్టర్ డా. యం. స్వర్ణలతాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వర్ణలతా దేవి తన ప్రసంగాన్ని కొన సాగిస్తూ కార్ల్స్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న చేస్తున్న విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల ఆశలను కళాశాల స్థాపన ఉద్దేశాన్ని అర్థం చేసుకుని క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసి జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు. కళాశాల కరస్పాండెంట్ ఎం సత్యవాణి మాట్లాడుతూ స్త్రీ శక్తి ఎంతో గొప్పదని, మేము ఆడవారిమి ఏమి చేయలేము అని భయపడకుండా మనకు స్ఫూర్తిగా మిగిలిన మహిళా మణుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఎదగాలని కోరారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె దీనమ్మ మాట్లాడుతూకార్ల్స్ సంస్థ అధినేత డాక్టర్ రంజాన్ బాబు నిరుపేద మహిళలు విద్యాపరంగా ఎదగాలనికళాశాలలు స్థాపించారని, వారి ఆశయాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ఆమె కోరారు. ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ మాట్లాడుతూ కార్ల్స్ కళాశాలలో ఉండే సౌకర్యాలు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వరం లాంటిదని సంస్థ కల్పించిన విద్యా అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సరోజిని, జ్యోతి, స్వరూప, అనూష, ఝాన్సీ పాల్గొన్నారు. కళాశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

**నరసరావు పేట మేజర్ న్యూస్ :** జన సేన పార్టీ కార్యాలయంలో పద్మ భూషణ్ కొణిదెల శివ శంకర వరప్రసాద్ చిరంజీవి జన్మదిన వేడుకలు జన సేన పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికులు , వీర మహిళలు , చిరంజీవి అభిమానుల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది చిరంజీవి సీనియర్ అభిమాని షేక్ రసూల్ ని జన సేన పార్టీ నాయకులు మరియు వీర మహిళలు శాలువాలతో సత్కరించటం జరిగినది తెలుగు సినిమా రంగంలో చరిత్ర గర్వించదగ్గ మహా నటుడు చిన్న స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ స్వయంకృషితో ఆనాడు రెండు మూలా స్థంభాలైన వారితో నటనలో పోటిపడి నూతనమైన , ఫైట్స్ , బ్రేక్, డిస్కో, మైదలైన డాన్స్ లతోటి వివిధ రకాల క్యాస్ట్యూమ్స్, లతో కొన్ని సీన్లు డూప్ లేకుండా కుర్రకారుని ఏదుర్కొంటూ ఐదు దశాబ్దాలుగా నేటికీ మెగా స్టార్ గా తన నటనా విశ్వరూపం తోటి విశ్వంభరుడిగా రేపు మన ముందుకు రాబోతున్న వెండితెర ఇలవేల్పు మా అన్నయ్య కొణిదెల కోదమసింహం కొణిదెల శివశంకర్ వర ప్రసాద్ చిరంజీవి కి నరసరావు పేట జన సేన పార్టీ తరపునుండి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జి వి ఎస్ ప్రసాద్, సీనియర్ చిరంజీవి అభిమాని షేక్ రసూల్, అచ్చుల సాంబశివరావు, షేక్ అద్రుఫ్ యాదవ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు , దమ్మవలం కొండలు , కృష్ణంశెట్టి ఏడుకొండలు , చిందుకూరి శ్రీనివాసరావు , అప్పిశెట్టి లక్ష్మీనారాయణ , పసుపులేటి పార్థసారథి , అడపాల వెంకటేశ్వర్లు , తెడ్ల వెంకటేశ్వర్లు , షేక్ ఖాజావలి షేక్ మహబూబ్ బాషా , గొట్టిపాటి శివ , మల్లెపూల దుర్గాకుమారి , అంబటి రేణుక , జక్కం నిర్మల , జడ శ్రావణి , క్రోసూరి మాధవి , యనమల కొండలు , మధు , గురజాల వాసు , ఆళ్ల శ్రీకాంతు , హనుమంతరావు , మిరియాల సోమ శంకర నాగ్ , వనపర్తి విష్ణు , నక్క గోపి , నాగరాజు , బెల్లంకొండ సత్యనారాయణ గోలి అంకారావు , అడపాల శ్రీనివాసరావు , అడపాల శేషు , ఆకుల శేషయ్య , బత్తుల దుర్గాప్రసాద్ , రామిశెట్టి అనిల్ కుమార్ , జూపల్లి కోటేశ్వరరావు , కొమ్మవరపు మల్లికార్జునరావు , దేవయ్య , ఢిల్లీ నాయుడు , పానాల నాగరాజు మొదలగువారు పాల్గొన్నారు.



# రాకపోకలకు అవకాశం కల్పించండి

**– డిఆర్ఎంకు ఎమ్మెల్యే బూర్ల వినతి**

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** శ్యామలనగర్ నుంచి వెంగలయపాలెం వెళ్ళే రైల్వే రోడ్ మార్గములో ఈ మధ్య కాలంలో కొన్ని అసాంఘిక కార్యక్రమాలు జరిగిందన రైల్వే అధికారులు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో రోడ్ మూసివేయటం, సెక్యూరిటీ తో రాకపోకలు బందు చేయటం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు శాసనసభ్యులు డా. బి. రామాంజనేయులు గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ సుధేష్ణ సేన్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాసనసభ్యులు మాట్లాడుతూ... గుంటూరులో పలు అభివృద్ధి పనులలో భాగంగా రైల్వే బ్రిడ్జిలు పనులు జరుగుతున్నందున ప్రజల అవసరాల దృష్ట్యా వెంగలయపాలెం నుంచి శ్యామలనగర్ గేట్ వరకు స్కూల్ విద్యార్థులు, చిన్న పనులు చేసుకునే కూలీలు, రైతులు రాకపోకలకు అడ్డంకి లేకుండా చూడాలని చెప్పారు. రైల్వే పరిసర ప్రాంతాలు నల్లపాడు, చల్లావారిపాలెం, తురకపాలెం, వెంగలయపాలెం గ్రామాల ప్రజలకు అనుమతి ఇవ్వాలని కోరారు. అందుకు డిఆర్ఎం సానుకూలంగా స్పందించినారు. లోకల్ వాళ్ళు ఆధార్ కార్డు చూపించి అనుమతి తీసుకోవచ్చు అని, స్టేట్ గవర్నమెంట్ నుంచి కూడా సెక్యూరిటీ ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరటం జరిగింది. అందుకు ఎమ్మెల్యే రైల్వే వారికి తప్పకుండా సహకరిస్తామని, మా పార్టీ లోకల్ క్యాడర్ కూడా సహాయ సహకారలు అందిస్తారని తెలపటం జరిగింది. సమావేశంలో టీడీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ షుకూర్, నల్లపాడు డివిజన్ పార్టీ అధ్యక్షులు గుంటూరు ప్రఖ్యాత్, క్లస్టర్ 3 ఇంచార్జి కల్లూరి అవినాష్, తురకపాలెం పార్టీ అధ్యక్షులు పొన్నగంటి శంకర్, పొన్నగంటి శ్రీను, గుంటూరు రూరల్ ఐటీడీపీ అధ్యక్షులు గుంటుపల్లి కుమారస్వామి, బత్తుల నాగ రామయ్య, అక్కినేడి మల్లికార్జున, గోవింద్ మరియు వివిధ గ్రామ నాయకులు, రైల్వే అధికారాలు పాల్గొన్నారు.




# యాచకుని హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**తెనాలి, మేజర్ న్యూస్ :** యాచకుని హత్య కేసులో నిందితుని తెనాలి త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుని వివరాలను సీఐ రమేష్ బాబు వెల్లడించారు. యాచకుడు వెంకట నారాయణ (65) పట్టణంలో భిక్షమెత్తుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. జూన్ 8 న రాత్రి రైల్వే స్టేషన్ రోడ్డులోని సాయిబాబా గుడి వెనుకనున్న విజయసారథి టింబర్ షాప్ వద్ద నిద్రిస్తున్నాడు. మృతిని వద్ద నగదు ఉందని గుర్తించిన కొల్లి రాజేష్ అతని వెంబడించాడు. మృతిని పక్కన పడుకుని నగదు ఇవ్వాలని కోరాడు. ఇందుకు మృతుడు నిరాకరించడం తో అతనిపై దాడి చేసి మృతిని దుప్పటి చింపి పేని దానితో మృతిని గొంతు బిగించి హత్య చేశాడు. మృతిని వద్ద ఉన్న నగదు దొంగిలించి పరారయ్యాడు. త్రీ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నివేదికలో హత్యగా తేలడంతో సంఘటన జరిగిన ప్రాంతంలో విచారణ చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరా ద్వారా హత్య జరిగిన తీరు తెలుసుకుని నిందితున్ని అరెస్ట్ చేశారు. నిందితుడు రాజేష్ కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలం లంకమాన్యం కు చెందినవాడిగా తెలిపారు. రాత్రి వేళల్లో యాచకులు రోడ్లపై ఒంటరిగా నిద్రించవద్దని సూచించారు. వీలున్నంత వరకు ఎక్కువ మంది ఒకేచోట నిద్రించేందుకు ప్రయత్నించాలని సూచించారు. అనుమానాస్పదంగా కనిపించిన వారి వివరాలు పోలీసులకు తెలపాలని కోరారు. కేసు ఛేదించిన సిబ్బందిని ఆయన అభినందించారు. సమావేశంలో ఎస్ఐ లు ప్రకాశరావు, కరిముల్లా, సిబ్బంది మురళి, జైకర్ బాబు, సురేష్ తదితరులు ఉన్నారు.



# ప్రతి అడుగు ప్రజల కోసమే

**– ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట శాసనసభ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవింద బాబు ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. శుక్రవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఆయన మరోసారి తన ప్రజా సేవా నిబద్ధతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఎమ్మెల్యేకు సమర్పించారు. గత వైసిపి ప్రభుత్వం వైఫల్యం కారణంగా ఈ నియోజకవర్గంలో రోడ్లు, విద్యుత్ సరఫరా, నీటి సమస్యలు, ఆరోగ్య సేవలు, మరియు రైతుల సమస్యలతో సహా అనేక సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ వేదిక ఒక ముఖ్య వేదికగా మారింది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సుమారు 150–200 మంది ప్రజలు తమ ఫిర్యాదులతో హాజరయ్యారు. ఈ ఫిర్యాదులలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా అంతరాయాలు, మరియు ప్రభుత్వ పథకాల అమలులో ఆటంకాలు వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :**

పద్మభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గుంటూరు నగరంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో లక్షతమల ఆకు పూజ నిర్వహించడం జరిగింది. అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్రబాబు నేతృత్వంలో ప్రధాన అర్చకులు శ్రీ హనుమాన్ మరియు శ్రీనివాస్ ఈశ్వర్ సహాయంతో లక్ష తమలపాకు పూజ ఎంతో ఘనంగా వేదమంత్రాలతో శ్రీరామ సీతారాముల హనుమాన్ మంత్రాలతో రంగ రంగ వైభవంగా జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచామృతాలు మరియు తీర్థప్రసాదాలు నైవేద్యంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంకా యుగంధర్ నాయుడు,పసుపులేటి రమణమూర్తి,తోట నాగేశ్వరావు,ఎర్రగోపు రమేష్,తరుణ్, శ్రీకర్ మరియు గోపిశెట్టి రాజశేఖర్,ఇంకా ఈ కార్యక్రమంలో జై చిరంజీవ జై జై చిరంజీవ అనే నినాదాలతో శ్రీరామ జయ రామ జయజయ రామ అంటూ జైశ్రీరామ్ జై వీర హనుమాన్ అంటూ భక్తులు పారదర్శన్ తో నినాదాలు చేయడం జరిగింది. చివరగా అందరికీ ప్రసాదాలు అందించడం జరిగింది. చాలా భక్తి రసంతో జరిగిన కార్యక్రమం మేకల రవీందర్ బాబు అందరికీ కృతజ్ఞతలు అభినందనలు చెబుతూ మెగాస్టార్ చిరంజీవి ఒక ఆయురారోగ్యాలు అతని యొక్క ఆయన యొక్క భవిష్యత్తు ఎంతో ప్రశాంతంగా జయప్రదంగా ముందుకు నడవాలని వాళ్ళ కుటుంబ సభ్యులు అందరికి ఆకు పూజ చేసి అందరికీ ఆశీర్వదించడం జరిగింది.

# పిడుగురాళ్ళలో ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు





**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

పద్మ విభూషణ్, డాక్టర్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గురజాల నియోజకవర్గ, పిడుగురాళ్ళ అఖిల భారత చిరంజీవి యువత కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో గురువారం పిడుగురాళ్ళ పట్టణంలోని సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలకలు, పుస్తకాలు అందజేసి, అనంతరం వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిడుగురాళ్ళ మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట చిన్న సుబ్బారావు, పట్టణ సిఐ వెంకట్రావు, జనసేన పార్టీ గురజాల నియోజవర్గ సమన్వయకర్త కటకం అంకారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, జనసేన మండల ఉపాధ్యక్షులు బయ్యావరపు రమేష్, గుర్రం కోటేశ్వరరావు, మల్లెల రామాంజి, కంభంపాటి ముక్కంటి, నకరికంటి నరసింహారావు, కామిశెట్టి అశోక్, కాపు నాయకులు దేశినేని మోహనరావు, కొమ్మా మహేష్ కుమార్, గుంటూరు శ్రీను, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు నకరికంటి శివ, పులగుర నరసింహారావు, వేపూరి గిరి, తెలుగుదేశం, జనసేన, బిజెపి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, చిరంజీవి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇకపై టీచర్ పోస్టుల భర్తీకి ప్రతిఏటా డిఎస్సీ నిర్వహిస్తాం

**– గత 14నెలల్లో సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశాం**
**– ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదే!**
**– దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు**
**– అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు**
**– విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

రాష్ట్రచరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించి, విజయ వంతంగా నిర్వహించాం. ఇకపై ప్రతిఏటా డిఎస్సీ ప్రకటించి ఖాళీలను భర్తీచేయనున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృధా చేయవద్దు. ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశాం, సంస్కరణల అంతిమ లక్ష్యం అభ్యసన ఫలితాలే. మెరుగైన ఫలితాలపై దృష్టిసారించాల్సిన బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులపై ఉంది. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమలులో జాతీయస్థాయిలో రాష్ట్రం 14వస్థానంలో ఉంది, ఈ పరిస్థితిలో మార్పు రావాలి. మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలి. దేశంలోనే మొట్ట మొదటి సారిగా ప్రతి బిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నాం. ఉపాధ్యాయుల సహకారంతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి బిడ్డకి గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అందించడమే లక్ష్యంగా పనిచేద్దాం అని మంత్రి అన్నారు.

**తల్లికి వందనం చివరి దశ నిధుల విడుదల :**

తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేశాం, చివరి విడతగా పెండింగ్ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ. 325కోట్లు విడుదల చేశాం. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 2024–2025 ఫీజు రీఎంబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలకు దాతల సహకారంతో భూసేకరణకు చర్యలు తీసుకోవాలి. తమిళనాడు, పంజాబ్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో అమలుచేస్తున్న విజయవంతమైన విధానాలను అధ్యయనం చేసి, ఉత్తమమైన ప్రీస్కూల్ పాలసీని సిద్ధంచేయండి. నిర్ణీత క్యాలండర్ ప్రకారం మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సైన్స్ & స్పోర్ట్స్ ఫేర్ లు నిర్వహించాలి. ఇందుకోసం శాప్ సహకారం తీసుకోండి. రాజ్యాంగ దినోత్సవం నాడు అసెంబ్లీ లో విద్యార్థులచే ప్రత్యేక సమావేశం నిర్వహించడానికి స్పీకర్ గారి అనుమతితో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి విద్యార్థులను ఎంపిక చెయ్యాలని ఆదేశించారు.

**మౌలిక సదుపాయాలకు దాతల సహకారం :**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో కీలకమైన మౌలిక సదుపాయాల (%జతీఢఱఝశ్రీ ఱఅటతీఞఝర్‌తీబఝ్‌బతీవ%) అభివృద్ధికి దేశ, విదేశాల్లో స్థిరపడిన ప్రముఖులు, దాతల సహకారం తీసుకోవాలి. ఆసక్తిగల తమ గ్రామాల్లోని స్కూళ్లను దత్తత తీసుకునేలా ఆయా స్కూళ్లకు అవసరమైన మౌలికసదుపాయాలతో ప్రత్యేకమైన వెబ్ సైట్ రూపొందించాలి. జాతీయస్థాయిలో పేరెన్నికగన్న కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలి. రాష్ట్రంలోని అనంతపురం, నెల్లూరు, ఏలూరు, కడప చిత్తూరులలో ఆధునీకరించిన సైన్స్ సెంటర్లను త్వరగా ప్రారంభించి, విద్యార్థులకు ఉపయోగకరంగా తీర్చిదిద్దండి. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 125 ఆటిజం సెంటర్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, ఏడాదిలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి.

**దేశంలోనే అత్యుత్తమంగా సెంట్రల్ లైబ్రరీ :**

దేశంలోనే అత్యుత్తమ మోడల్ తో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణాన్ని చేపట్టాలి. 2లక్షల చదరపు అడుగుల్లో డిజైన్ చేస్తున్న ఈ లైబ్రరీ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోండి. విశాఖపట్నం జగదాంబ సెంట్రల్ లో ప్రతిపాదించిన రీజనల్ లైబ్రరీని 50వేల అడుగుల్లో నిర్మించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. పబ్లిక్ లైబ్రరీల్లో నిర్ణీత సమయాలను ఖచ్చితంగా అమలుచేసేలా సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలుచేయండి. ఉమ్మడిజిల్లా కేంద్రాల్లో ప్రస్తుతం 13మాత్రమే జిల్లా గ్రంథాలయాలు ఉన్నాయి. వాటితో పాటు కొత్తగా ఏర్పాటైన జిల్లా కేంద్రాల్లో కూడా జిల్లా గ్రంథాలయాలు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ గ్రంథాలయాలను అనుసంధానిస్తూ ఇంటిగ్రేటెడ్ కామన్ సాఫ్ట్ వేర్, వెబ్ సైట్ రూపొందించాలి. అందులో పెండింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, బుక్ యాక్సెస్, లైబ్రరీ మేనేజ్ మెంట్ వివరాలను అందుబాటులో ఉంచాలి.

**సెస్సు నిధులతో లైబ్రరీల అభివృద్ధి :**

స్థానిక సంస్థలనుంచి సుమారు రూ. 213 కోట్ల రూపాయల మేర సెస్సు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని రాబట్టి లైబ్రరీలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ లైబ్రరీల్లో విజ్ఞానవంతమైన కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలి. నేషనల్ మిషన్ ఫర్ లైబ్రరీ నుంచి రాష్ట్రానికి మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలి. ఇందులో రాజమండ్రి గ్రంథాలయానికి రూ. 87లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ ఏడాది ప్రభుత్వలైబ్రరీల్లోని పుస్తకాలతో ప్రిపేరైన 350మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు లభించాయి. లైబ్రరీల వల్ల కలిగే ప్రయోజనాలపై పెద్దఎత్తున క్యాంపెయిన్ నిర్వహించాలి. పోటీపరీక్షలకు అవసరమైన అన్నిరకాల పుస్తకాలు లైబ్రరీల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృతికా శుక్లా, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి సిఎన్ దీవెన్ రెడ్డి, పబ్లిక్ లైబ్రరీస్ డైరక్టర్ కృష్ణమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్ యు డైరెక్టర్ పిసిని సాయి విజయ్ కి జాతీయ పురస్కారం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**




హైదరాబాద్‌లోని ఎన్ఇఐ కన్వెన్షన్, జన్వాడాలో ఇటీవల ఇకె ఉపదేశ మీడియా ఆధ్వర్యంలో జరిగిన రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ అవార్డ్స్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి చెందిన స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) డైరెక్టర్ పిసిని సాయి విజయ్ కి చేంజ్ మేకర్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ అవార్డు లభించింది. ఈ పురస్కారం ఆయన విద్యార్థుల కోసం నిరంతర కృషి, నిబద్ధత, వినూత్నమైన పద్ధతుల ద్వారా యువత జీవితానికీ అవసరమైన నైపుణ్యాలను అందించడానికి చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా ప్రదానం చేయబడింది. ఈ అవార్డు కోసం దేశవ్యాప్తంగా అనేక నామినేషన్లు అందినప్పటికీ సాయి విజయ్ కృషి ప్రత్యేకమైందిగా నిలిచి, ఆయనను ఎంపిక చేసిన జ్యూరీ నిర్ణయం విశేషంగా నిలిచింది. ఈ విజయంపై కేఎల్ఈఎఫ్ విశ్వవిద్యాలయం ఆయనను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. సాయి విజయ్ ఈ ప్రతిష్టాత్మక అవార్డు నిజమైన విద్యా రంగంలో మార్పు సాధించినందుకు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పి.ఎస్ వర్మ, ప్రొ వీసీలు డాక్టర్ వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు.

# చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పద్మభూషణ్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సాయికృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, సింగరాజు చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు వయోవృద్ధులకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.. సింగరాజు సాయికృష్ణ తెలిపారు. ఈ శిబిరం లో షుమారు 50 మంది కి పైగా ఉచితం గా పరీక్షలు చేసి, మందులు పంపిణి చేశారు. అనంతరం పల్నాడు చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు, జనసైనికులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో మెగాస్టార్ జన్మదిన వేడుకలు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
కష్టేఫలి అనే పదానికి నిదర్శనం మెగాస్టార్ చిరంజీవి అని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు అన్నారు. పద్మ విభూషణ్, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, శుక్రవారం మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో తిరుమల శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ, ఏ విధమైన అండ లేకపోయినా చిరంజీవి కష్టపడి ఎదిగి మెగాస్టార్ గా ఉన్నత స్థాయిని అధిరోహించారని తెలిపారు. బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవా కార్యక్రమాలతో ప్రజల్లో విశేష ఆదరణ పొందారని పేర్కొన్నారు. ఆయన క్రమశిక్షణ, నీతి, నిజాయితీ అనేక అవార్డులను మెగాస్టార్ సొంతం చేసిందని ప్రశంసించారు. కేంద్ర మంత్రిగా ఎన్నో సేవలందించారని తెలిపారు. ఆయన సోదరుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి ప్రజల తరపున పోరాడిన తీరును గుర్తు చేశారు. మెగాస్టార్ చిరంజీవి మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.




జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి


## కొండవీటి ఈ ఎన్ టీ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ల కోసం లైవ్ సర్జరీ వర్క్‌షాప్

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని కొండవీటి ఈ ఎన్ టీ హాస్పిటల్‌లో శుక్రవారం ఇఎన్టీ జూనియర్ డాక్టర్ల కోసం సెకండ్ హ్యాండ్స్ ఆన్ సర్జరీస్ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఇఎన్టీ జూనియర్ డాక్టర్లకు లైవ్ సర్జరీ వర్క్‌షాప్ నిర్వహించడం అత్యంత ఆనందదాయకమని, ఇలాంటి కార్యక్రమాలు యువ వైద్యులకు ఆచరణాత్మక అనుభవాన్ని, నైపుణ్యాన్ని అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌లను మరింతగా ప్రోత్సహించాలని, వీటి ద్వారా వైద్య రంగంలో నాణ్యమైన సేవలు అందించేందుకు యువ వైద్యులు సన్నద్ధమవుతారని ఆయన అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో వినుకొండ, కాకినాడ, తాడిపత్రి, త్రివేండ్రం, వరంగల్‌ల నుంచి జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు. వీరు లైవ్ సర్జరీల ద్వారా ఆచరణాత్మక శిక్షణ పొందే అవకాశం కలిగింది. ఈ కార్యక్రమం యువ వైద్యులకు వారి నైపుణ్యాలను మెరుగు



పరచుకోవడానికి, తాజా వైద్య పద్ధతులను అర్థం చేసుకోవడానికి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమం ఆర్గనైజర్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు.

## మరణానంతరమే అసలు జీవితం ప్రారంభం

**– స్వర్గ, నరకాలు మానవుల యొక్క చిట్ట చివరి మజిలీ**
**– పాప కార్యాలకు దూరంగా ఉంటూ అల్లాహ్ ఆరాధనలో ఎక్కువ సమయం గడపాలి**
**– జనాబ్ సయ్యద్ ఇల్యాస్**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** జీవిత లక్ష్యం లేని కొందరు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నారని, అయితే మరణానంతరమే అసలు జీవితం ప్రారంభం అవుతుందనే విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జనాబ్ సయ్యద్ ఇల్యాస్ అన్నారు. మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారక నగర్ మస్జిద్ ఏ మొహమ్మద్ అహ్లె హదీస్ లో శుక్రవారం ఆయన జుమా ఖుత్బా ప్రసంగం చేశారు. చాలామంది జీవిత లక్ష్యం లేని వారు మరణమే శరణం అనుకుంటూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. మానవ శరీరం, ఆత్మ సృష్టికర్త అల్లాహ్ దేనని, మనం ఇష్టం వచ్చినట్లు జీవించడానికి, చనిపోవడానికి మనల్ని అల్లాహ్ పుట్టించలేదన్నారు. ఆత్మహత్య మహా పాపమని, వాస్తవానికి మరణానంతరమే అసలు జీవితం ప్రారంభం అవుతుందన్నారు. పరలోక జీవితం, సమాధి జీవితం, ప్రళయ దిన జీవితంతో పాటు స్వర్గ –నరకాల జీవితం చిట్ట చివరి మజిలీ కూడా ఉందన్నారు. ప్రళయ దినం రోజు సమస్త మానవులను తిరిగి లేపి అల్లాహ్ ప్రశ్నిస్తాడని, ప్రజలు చేసిన పాపాలకు, పుణ్యాలకు ప్రతిఫలం లభిస్తుందన్నారు. ప్రళయ దినం రోజు భార్య, పిల్లల ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి స్వర్గానికి వెళ్లాలని మానవుడు అనుకుంటాడన్నారు. అటువంటి గడ్డుదినం రోజు గౌరవప్రదంగా ఏడు రకాల పనులు చేసే వారిని అల్లాహ్ ప్రళయ దినం నుంచి రక్షించి అర్ష్ యొక్క నీడలో స్థానం కల్పిస్తాడని చెప్పారు. వారిలో ఒకరు న్యాయంగా పరిపాలించే రాజు (ఖలీఫా), తన యవ్వనాన్ని అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టిన వారు, ఎవరి హృదయం అయితే మసీదును అంటిపెట్టుకొని ఉంటుందో అటువంటివారు, అల్లాహ్ కొరకు పరస్పరం ప్రేమించుకునేవారు, అందమైన స్త్రీ పిలిచినా వ్యభిచారానికి దూరంగా ఉండేవారు, కుడి చేత్తో దానం చేస్తే ఎడమ చేతికి కూడా తెలియకుండా చేసే వారు, ఏకాంతంలో అల్లాహ్ ను ఆరాధించేవారు... నేటి యువత డ్రగ్స్, ఇతర వ్యసనాలకు బానిసలుగా మారిపోతున్నారని, డ్రగ్స్ దొరక్క ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారన్నారు. దీనికి కారణం తల్లిదండ్రులు, సమాజంలో పెద్దలు వారిని సరిగా పట్టించుకోకపోవడమేనన్నారు. యువత తమ జీవిత లక్ష్యాన్ని తెలుసుకోవాలని, యవ్వనంలో పాప కార్యాలకు దూరంగా ఉంటూ అల్లాహ్ ఆరాధనలో ఎక్కువ సమయం గడపాలన్నారు.

## వైసీపీలో దళితులకు సముచిత స్థానం లేదు

**– పదవికి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నా**
**– వైసీపీ ఆత్మకూరు గ్రామ అధ్యక్షుడు జాలాది నాగేశ్వరరావు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో దళిత సామాజిక వర్గం వారికి ప్రాధాన్యత లేకపోగా, అవమానాలకు గురి చేస్తున్నారని ఆ పార్టీ ఆత్మకూరు గ్రామ అధ్యక్షుడు జాలాది నాగేశ్వరరావు మండి పడ్డాను. ఈ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ఆర్సిపిలో పార్టీ కార్యక్రమాలకు సంబంధించి కనీసం సమాచారం కూడా తనకు ఇవ్వటం లేదని వాపోయారు. కేవలం దళిత సామాజిక వర్గానికి చెందిన వాడిననే తనను అవమానాలకు గురి చేస్తున్నారని తెలిపారు. పార్టీలో ఓ అగ్రకుల వర్గం వారు దళితుల పట్ల అవమానకరంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తనను మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి మునుగుతోంది అంటూ విష ప్రచారాన్ని చేయటం వైఎస్ఆర్సిపిలో సాధారణమైపోయిందని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతున్న సమయంలో ఇది ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. గతంలో ఓ ఛానల్ లో అమరావతి వేశ్యల రాజధాని అంటూ డిబేట్ లో మాట్లాడినప్పటికీ కనీసం వైఎస్ఆర్సిపి తరఫున ఖండించకపోవడం అమరావతి పట్ల ఎంత చిన్నచూపు ఉందో అర్థం అవుతుందని విమర్శించారు..రాజధాని అమరావతిలో దళితులు ఎక్కువగా ఉన్నందునే ఈ విధమైన విష ప్రచారానికి వైఎస్ఆర్సిపి తెరతీసిందని ఆరోపించారు. అమరావతి అభివృద్ధిని అడ్డుకోవాలని వైఎస్ఆర్సిపి కుట్రలు పన్నిందని పేర్కొన్నారు. ప్రజలు వైఎస్ఆర్సిపి కుట్రలను గమనించి కేవలం 11 సీట్లకు పరిమితం చేశారని ఇదే విధమైన తీరును కొనసాగిస్తే ఆ 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి ఉండదని



మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తన పదవికి వైఎస్ఆర్సిపి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు ప్రధానంగా దళితుడినని తనను చిన్నచూపు చూసిన కారణంగానే తాను వైసిపి నుండి బయటకు వచ్చినట్లు చెప్పారు. ఆత్మకూరు గ్రామంలో ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ గోల్డ్ హబ్ ఏర్పాటు చేస్తున్నారని దీనివలన ఎన్నో వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. గతంలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో అభివృద్ధిని మరిచి దోచుకోవటమే ఎజెండాగా పెట్టుకొని నాయకులు ముందుకు వెళ్లారని ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా అభివృద్ధిలో వెనుకబడిపోయిందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో దళితులపై విపరీతమైన దాడులు జరిగాయని అన్నారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ అనే వ్యక్తిని నడి వీధిలో విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారని విమర్శించారు. ఎందరో దళిత సామాజిక వర్గం వారిని హత్య చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ హయాంలో దళితులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని ప్రశంసించారు. వైసిపి లో ఇదే విధమైన నిర్లక్ష్య సంస్కృతి కొనసాగితే ఆ పార్టీ మనుగడ కష్టమని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో చిట్యాల శీను, కొమ్ము సామ్యూల్, సంపత్, చిట్యాల పెద్ద శ్రీనివాసరావు, కొండపల్లి మధుబాబు, ప్రభాకర్, ధర్మారావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడిలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తెలిపారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం స్వయం ఉపాధి కోసం కల్పిస్తున్న ఇటువంటి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకుంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబాలను చక్కదిద్దుకోవచ్చని అన్నారు. శిక్షణలో రాణించి పలువురు మహిళలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. మూడు నెలల పాటు శిక్షణ పొందిన తర్వాత ఉచితంగా కుట్టు మిషన్లు అందించబడతాయని చెప్పారు. మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మండల మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, పందిపాటి ఏసు ప్రసాద్, అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, యేమినేని సుధాకర్, అన్నే నందకిషోర్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

